శ్రీ అంబా నవమణి మాల / ఆర్యా నవకం



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ అంబా నవమణి మాల / ఆర్యా నవకం - భావార్థముతో. -

01. వాణీం జితశుకవాణీమ్ అలికులవేణీం
భవాంబుధి ద్రోణీం।
వీణాశుకశిశుపాణీం నతగీర్వాణీం నమామి శర్వాణీం॥

వాక్కులకు అధిదేవతగా, చిలుక పలుకులవలె మధురమైన పలుకులు కలిగి, నల్లని తుమ్మెదల గుంపు వంటి కేశపాశములు కలిగి, ఈ సంసార సాగరమును తరింపచేయుటలో నావ వంటిదై, చేతిలో వీణను, చిలుకను ధరించినదై, దేవతలచే ఆరాధించబడునదైన భగవతికి నమస్కరించుచున్నాను..

02. కువలయదలనీలాంగీం కువలయ రక్షైకదీక్షితాపాంగీం।
లోచనవిజితకురంగీం మాతంగీం నౌమి శంకరార్ధాంగీం॥

మాతంగముని కుమార్తెగా, శివుని అర్ధశరీరిణిగా, కువలయ పుష్పమువలె ముదురు వర్ణము కలదై, తన క్రీగంటి చూపుతో జగత్తును కరుణించునదై, లేడి కనులయొక్క సౌందర్యమును తిరస్కరించు నేత్రసౌందర్యము కలదైన భగవతికి నమస్కరించుచున్నాను.

03. కమలాకమలజకాంతాకర సారసదత్తకాంతకరకమలాం।
కరయుగలవిధృతకమలాం విమలాం
కమలాంకచూడసకలకలాం॥

పవిత్రతకు ప్రతిరూపమై, చంద్రరేఖను శిరసున ధరించినవాని అంతరాత్మయై. పద్మముల వంటి తన హస్తములలో, లక్ష్మి సరస్వతుల హస్తములను గ్రహించినదై, తన రెండు చేతులలోనూ కమలములను ధరించినదైన భగవతికి నమస్కరించుచున్నాను.

04. సుందరహీమకరవదనాం కుందసురదనాం
ముకుందనిధిసదనాం।
కరుణోజ్జీవితమదనాం సురకుశలాయా
సురేషుకృతకదనాం॥

దేవతల రక్షణార్థం అసురులను సంహరించినదై, పూర్ణచంద్రుని బోలిన చల్లని ముఖ బింబము కలదై, మల్లె మొగ్గలవంటి పలువరస కలిగినదై, విష్ణు భగవానుని వెనుక మహా మాయయై, అపారమైన కరుణతో మన్మథుని తిరిగి బ్రతికించినదైన భగవతికి నమస్కరిస్తున్నాను.

05. అరుణాధరజితబింబాం జగదంబాం
గమనవిజితకాదంబాం।
పాలితసుజనకదంబాం పృథుల నితంబాం
భజే సహేరంబాం॥

బింబ ఫలములవంటి ఎర్రటి అధరములు కలిగినదై, తన సుందరమైన నడకతో హంస నడకను తిరస్కరించునదై, సకల జగత్తును రక్షించునదైన భగవతికి నమస్కరించు చున్నాను.

06. శరణాగతజనభరణాం కరుణావరుణాల యాం
నవావరణాం।
మణిమయదివ్యాంభరణాం
చరణాంభోజాతసేవకోద్ధరణాం॥

తన పాద పద్మములను ఆశ్రయించిన భక్త జనులను అన్ని కష్టములనుండి రక్షించునదై, రక్షణ కోరినవారిని ఎల్లప్పుడూ కాపాడునదై, దయా సముద్రురాలై,

ప్రకాశముతో నిండిన వస్త్రములను, రత్నాభరణములను ధరించిన భగవతికి నమస్కరిస్తున్నాను.

07. తుంగస్తనజితకుంభాం కృతపరిరంభాం శివేన
గుహడింభాం।
దారితశుంభనిశుంభాం నర్తితరంభాం
పురో విగతదంభాం॥

తన సుందర నృత్యముచే దేవనర్తకియైన రంభ గర్వమును తృణీకరించినదై, కుంభములవంటి మాతృస్థానములు కలదై, శంభుదేవునిచే దగ్గరకు తీసుకొన బడినదై, సుబ్రహ్మణ్యునికి మాతయై, శుంభ నిశుంభులను సంహరించినదైన భగవతికి నమస్కరిస్తున్నాను.

08. సురజనరక్షాదీక్షాం ప్రత్యక్షదైవతాధ్యక్షాం।
వాహీకృతహర్యక్షాం క్షపితవిపక్షాం సురేషుకృతరక్షాం॥

దేవతల యొక్క శత్రువులను సంహరించినదై, దేవతల రక్షణయందు ఆసక్తి కలదై, జగదీశ్వరియై, సింహవాహనారూఢయైన భగవతికి నమస్కరించుచున్నాను.

09. ధన్యాం సురవరమాన్యాం
హిమగిరికన్యాం త్రిలోకమూర్ధన్యాం।
విహృతసురద్రుమవన్యాం వేద్మి వినా త్వాం న
దేవతాస్వన్యాం॥

దేవతలందరిచే గౌరవింపబడి హిమవంతుని కుమార్తెయై, మూడు జగములకు ఆధీశ్వరియై, దేవతలు అనే వనములోని వృక్ష సమూహములలో సంచరించునదైన భగవతి తప్ప మరి యే ఇతర దేవతా నాకు తెలియదు.

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

10. ఏతాం నవమణిమాలాం పఠంతి భక్త్యేహ యే
పరాశక్త్యాః।
తేషాం వదనే సదనే నృత్యతి వాణీ రమా చ
పరమముదా॥

ఎవరైతే ఈ అంబా నవమణిమాలను లేక ఆర్యా నవకాన్ని, నిత్యం భక్తి శ్రద్ధలతో నిత్యం పఠిస్తారో, వారి వదనములో, నాలుకపై, ఇంటిలో వాణీదేవి, రమాదేవి భగవతీ దేవి నిరంతరం నాట్యమాడుతుంటారు.

11. పాతయ వా పాతాలే స్థాపయ వా సకలభువనసామ్రాజ్యే।
మాతస్తవ పదయుగలం నాహం ముంచామి
నైవ ముంచామి॥

పాతాళ లోకములోను, సకల భూప్రపంచములోను, స్వర్గలోకములోను, అమ్మా, నీ పాదయుగములను మించినది మరొకటి లేదు లేదు లేదు.

// ఇతి శ్రీ అంబా నవమణిమాలా స్తోత్రమ్ / ఆర్యా నవకమ్ సంపూర్ణమ్ //

– – – = – – –



Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)

Kiron Type Institute